నమస్తే తెలంగాణ
మన పత్రిక మన ఆత్మగౌరవం

**Date: 04-02-2016 Page no: 03**



# ఇన్‌కాయిస్ ఓపెన్‌డేకు విశేష స్పందన

**దుండిగల్, నమస్తే తెలంగాణ :** నగర శివారు కుత్బుల్లాపూర్ మండలం ప్రగతినగర్ సమీపంలోని జాతీయ మహా సముద్ర పరిశోధన సేవాసంస్థ(ఇన్‌కాయిస్)లో బుధవారం నిర్వహించిన ఓపన్‌డేకు విశేష స్పందన లభించింది. ఇన్‌కాయిస్ ఆవిర్భవించి 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నగరంలోని పలు కార్పొరేట్ పాఠశాలలకు చెందిన సుమారు 1500మంది విద్యార్థులు ఇన్‌కాయిస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సముద్ర గర్భంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు, మత్స్యకారులకు, సముద్ర తీరప్రాంతాల ప్రజలకు ఇన్‌కాయిస్ అందిస్తున్న సేవలను విద్యార్థులు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌కాయిస్ డైరెక్టర్ షహనాయ్, శాస్త్రవేత్తలు సత్యనారాయణ, శ్రీనివాసులుతో పాటు కేకేవీ చారి, నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.